# పథకాలతోనే ప్రజల అర్థికాభివృద్ధి

**- మేయర్, ఎమ్మెల్యే కాటసాని**

**కర్నూలు మన్సిపల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

పథకాలతోనే ప్రజలు అర్థికాభివృద్ధి చెందుతున్నారని మేయర్ బి వై రాయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం 19వ వార్డు 47వ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్నికొనసాగించారు. ప్రతి ఇంటికి వెళ్లి పథకాలు అందుతున్నతీరును అడిగి తెలుసుకున్నారు. కుటుంబాలవారిగా వారు అందుకున్న సంక్షేమపథకాలను వివరించారు. కొందరు స్థానిక సమస్యలు చెప్పగా వెంటనే పరిష్కరించాలని అధికారులను అదేశించారు. మేయర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థకు ఏకంగా రూ.60 వేల కోట్లు కేటాయించి తద్వారా భావితరాలకు భరోసా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జగన్ మోహన్‌రెడ్డి పాలనలో పేద, మధ్య తరగతి పిల్లలు కూడ కార్పొరేట్‌స్థాయిలో విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా అమలు చేసిన నవరత్నాలే వైయస్‌ఆర్‌సీపీ విజయానికి నాంది పలుకుతాయని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి హాయంలో ఒక్కపేదవాడికి కూడ ఇల్లు, లేదా స్థలం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రతిపేదవాడికి ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో 32 లక్షల మంది పేదలకు ఇళ్ళస్థలాలు ఇవ్వడం జరిగిందనాన్నరు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టరు ఎన్ గోపాల్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్‌రెడ్డి, వైసీపీ మహిళా విభాగం జోనల్ ఇంచార్జీ గాజుల శ్వేతారెడ్డి, కార్పొరేటర్లు నాగలక్ష్మీరెడ్డి, లక్ష్మీకాంతారెడ్డి, సదర్శన్‌రెడ్డి, నారాయణరెడ్డి, సానా శ్రీనివాసులు, జయరాముడు, డిఈఈ రవిప్రకాష్ నాయుడు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్ రాజు, రఫీ, నరసింహులు, వాలంటీర్ల తదితరులు పాల్గన్నారు.











యుద్ధం మొదలైంది ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరిగి ఆరు నెలలు కష్టపడాలని మనదే విజయమని, ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ వచ్చిన సైకో పాలనలో రాష్ట్ర సర్వనాశనం అయిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అన్నారు. మంగళవారం రాయలసీమలో ప్రాజెక్టుల సంధర్శనలో బాగంగా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి లిఫ్ట్‌ఇరిగేషన్ ప్రాజెక్టును సంధర్శించేందుకు వచ్చారు. చంద్రబాబు మాట్లాడుతు శ్రీశైలం ప్రాజెక్టు నుండి రాయలసీమకు సాగునీరు, త్రాగునీరు సమస్య లేకుండా చేసి జాతికి అంకితం చేశానని, బానకచెర్ల సాగునీటికి త్రాగునీరుకు గేట్‌వే లాంటిదన్నారు. 83లో యన్.టి.ఆర్. కృష్ణానది శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా ఎస్.ఆర్.బి.సి. తెచ్చి రాయలసీమను సస్యశ్యామలం చేశారని, సీమకు నీళ్ళు ఇస్తేనే మద్రాసు నీరు ఇస్తామని తేల్చిచెప్పిన వ్యక్తి ఎన్.టి.ఆర్.అని, గాలేరు, నగరి వరకు నీరు ఇవ్వాలని ఆయన తెలిపారన్నారు. రాయలసీమకు అన్యాయం చేసిన సి.యం.జగన్ ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.

• వివరాలు 2లో

# యుద్ధం మొదలైంది..!

- సైకో పాలనలో రాష్ట్రం సర్వనాశనం
- 2024లో అధికారం చేపట్టగానే విధ్యుత్ చార్జీలు తగ్గిస్తాం
- రాయలసీమకు తెలుగుగంగ ద్వారా నీళ్ళు ఇచ్చిన ఘనత ఎన్.టి.ఆర్.దే

నందికొట్కూరు, ప్రభాతవార్త:

## ప్రతి పేదవాడి మొహంలో .. చిరునవ్వు చూడాలన్నదే.. జగన్ లక్ష్యం

- రామదుర్గం గ్రామానికి సంక్షేమ పథకాల ద్వారా రూ.17కోట్లు లబ్ది
- జిల్లాలో మొదటిసారిగా మంత్రి గుమ్మనూరు జయరాం సమక్షంలో రచ్చబండ కార్యక్రమం

**ఆలూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త**

ప్రతి పేదవాడి మొహంలో చిరునవ్వు చూడాలన్నదే.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని..రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం ఆలూరు నియోజకవర్గంలోని చిప్పగిరి మండల పరిధిలోని రామదుర్గం గ్రామంలో జిల్లాలో మొదటిసారిగా మంత్రి జయరాం సమక్షంలో రచ్చబండ కార్యక్రమం ప్రారంభించారు. 16కొత్త ఫించన్లు, 41రేషన్‌కార్డులు నిరుపేదలకు మంజూరు చేశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ ప్రజలకు అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకుని అక్కడికక్కడే వారి సమస్యలను పరిష్కరించేందుకు రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మరింత చేరువలో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జయరాంకు వైకాపా నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమం ప్రతి ఇంటిని దర్శించి గత నాలుగేళ్లలో ప్రభుత్వం చేసిన మేలును వారికి వివరించి వారి సమస్యలు విని అప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిష్కరించారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి సచివాలయాల ద్వారా ఇంటివద్దకే సేవలందిస్తున్నారన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల్లో దాదాపు 35ప్రభుత్వ శాఖలకు సంబంధించి 500సేవలు అందుబాటులో ఉండడం ద్వారా ప్రజలకు నేరుగా గ్రామస్థాయిలోనే మెరుగైన సేవలు సచివాలయం ద్వారా అందుతున్నాయన్నారు. నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలోని ప్రతి గడపలో అర్హతల ప్రకారం సంక్షేమ ఫలాలు లభించాయన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునేందుకు సిఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు. నేడు మన జగనన్న ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ది చేకూరుస్తుందన్నారు. రామదుర్గం గ్రామానికి రూ.17కోట్లు అర్హత ఉన్న ప్రతిఒక్కరికి పైసా అవినీతి లేకుండ నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. జిల్లాలో జూలై 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా జిల్లాలోని 672సచివాలయాల పరిధిలో ఇంటింటికి వెళ్లి 4,38,208సర్వీసులను ఎలాంటి సర్వీసులు చార్జీలు లేకుండ దరఖాస్తు చేసుకున్న వారందరికి 11రకాల పత్రాలను అందచేయడం జరిగిందన్నారు. అనంతరం మంత్రి జయరాం, మంత్రి సోదరులు దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, ఆలూరు వైకాపా ఇంచార్జ నారాయణస్వామి, ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణలను నాయకులు గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రోహిణి, నియోజకవర్గ యువజన అధ్యక్షులు విక్రాంత్ రెడ్డి, ఎంపిటిసి మల్లికార్జున, మాజీ జడ్‌పిటిసి రామ్‌భీమ్‌నాయుడు, చిప్పగిరి మండల కన్వినర్ రంగస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న సురక్ష విజయవంతం - కలెక్టర్ డా.సృజన

**: ప్రజలకు ఉచితంగా 4,38,208 సర్వీసులు అందించాం**



**కర్నూలు, ఆగస్టు 01, ప్రభాతవార్త :** జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎటువంటి సర్వీస్ ఛార్జ్ తీసుకోకుండా 4,38,208 సర్వీసులు ఉచితంగా అందించామని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంపై జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యతో కలిసి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 1వ తేది నుండి జూలై 31వ తేది వరకు 25 మండలాలు, 4 మున్సిపాలిటీల పరిధిలో ఉన్న 672 సచివాలయలలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం, మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి, సచివాలయం స్థాయి అధికారులు అందరూ టీంగా ఏర్పడి పూర్తి స్థాయిలో విజయవంతం చేశారన్నారు. ప్రభుత్వ పాలన ప్రజలకు మరింత దగ్గరగా చేసే విధంగా ఈ కార్యక్రమం జరిగిందన్నారు. సచివాలయ పరిధిలో ఉన్న ప్రతి ఇంటికి ముందుగానే వెళ్లి వారికి కావాల్సిన సర్వీసులు ఏవైనా ఉన్నాయా అని తెలుసుకుని, సుమోటోగా వాలంటీర్ ద్వారా అప్లికేషన్ పెట్టించామన్నారు. వారం రోజుల తర్వాత ఆ సచివాలయంలోనే క్యాంపు ఏర్పాటు చేసి ఎంపీడీవో, డిప్యూటీ తహశీల్దార్ ఒక టీంగా, తహశీల్దార్, ఈఓఆర్డి మరొక టీంగా ఏర్పడి సచివాలయ పరిధికి వెళ్లి ఏ సర్వీసెస్ అయితే రిజిస్టర్ చేశారో ఆ సర్వీసెస్ కి సంబంధించిన సర్టిఫికెట్లు ప్రజలకు నేరుగా అందించామని తెలిపారు. 672 సచివాలయాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసి 4,38,208 సర్వీసులు అందించామన్నారు. వచ్చిన అప్లికేషన్స్‌లో 98.48 శాతం సర్వీసులను ప్రజలకు ఎటువంటి సర్వీస్ ఛార్జ్ లేకుండా ఉచితంగా అందించామన్నారు.. మండల యంత్రాంగం వేగంగా, సమర్థవంతంగా ప్రజలకు సేవలు అందించారని కలెక్టర్ పేర్కొన్నారు. 4,38,208 సర్వీసులు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా డెలివరీ చేయడం జరిగిందని విద్యా సంవత్సరం, ఆర్థిక సంవత్సరం ప్రారంభం కనుక ప్రజలకు ఈ క్యాంపులు బాగా ఉపయోగపడ్డాయన్నారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్ లాంటివి, మ్యుటేషన్ లాంటి సేవలను వారం రోజులలో ఇవ్వలేము, కనుక వాటికి సంబంధించిన దరఖాస్తులను తీసుకొని నిర్దిష్ట గడువు లోపు అర్జీదారులకు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమాలలో ఏఇంటి వారైనా ఫిర్యాదు ఇచ్చినట్లయితే సదరు సమస్య పరిష్కారం అయిందని వారికి తెలియజేయడంతో పాటు పరిష్కారం కాని వాటిని ఏ కారణం చేత పరిష్కారం కాలేదని వారికి తెలియజేయడానికి ఈ క్యాంపులు, ఇంటింటి సర్వే చాలా ఉపయోగపడ్డాయని, ప్రజలకు ఏవైతే హక్కుగా అందా లో వాటిని అందజేయడానికి ఈ క్యాంపులు ఎంతగానో ఉపయోగపడ్డాయని జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఓ అప్పలకొండ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి పాల్గొన్నారు.

## సీసీ పుటేజీ ఆధారంగా చోరీ కేసు చేధింపు



2లో

- రెండు రోజుల్లోనే కేసును చేధించిన వన్‌టౌన్ పోలీసులు
- 17 జతల బంగారు కమ్మలు స్వాధీనం
- 13 జతల బంగారు కమ్మలను మణప్పరం ఫైనాన్స్‌లో తాకట్టు
- ప్రతి దుకాణం, ఇళ్లల్లో సీసీ కెమెరాలను అమర్చుకోవాలి

: డీయస్పీ శివనారాయణస్వామి

## కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లను కలసిన సూపరింటెండెంట్..

**కర్నూలు, ఆగస్టు 01, ప్రభాతవార్త :**

ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డా.వెంకట రంగారెడ్డి మంగళవారరం కర్నూలు జిల్లా కలెక్టర్ డా.సృజన, జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్యను మ్యాదపూర్వకంగా కలిశారు. ఆసుపత్రి విషయాలపై పలు విషయాలు చర్చించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించినందుకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డా. వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




## కెడిసిసి చైర్మన్‌ను సన్మానించిన ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్

**కర్నూలు రూరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త**



కెడిసిసి బ్యాంక్ చైర్మన్ ఎస్‌వి విజయ మనోహరి, ఎస్‌వి మోహన్‌రెడ్డి దంపతులను వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు మంగళవారం వారి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువా, పూలమాలతో సత్కరించి అమ్మవారి ప్రసాదంగా నిమ్మకాయల దండ, పూలమాల అందచేశారు. కెడిసిసి చైర్మన్ విజయమనోహరి రైతులు, ప్రజలకు మంచి సేవలు అందించాలని బేతం కృష్ణుడు కోరారు. అమ్మవారి ఆశీస్సులు కెడిసిసి చైర్మన్ విజయమనోహరి, ఎస్‌వి మోహన్‌రెడ్డిలకు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గార్గేయపూరం వైసిపి మండల నాయకుడు గోవర్ధన్, రామకృష్ణ తదితరులున్నారు.

## ప్రజా ప్రతి'నిధి'నా..

# ప్రభుత్వ అధికారినా..!

- తహశీల్దార్ కార్యాలయంలో అంతాతానై వ్యవహార శైలి..
- పైస్థాయి అధికారైనా తన కనుసన్నల్లో నడవాల్సిందే..
- వినకపోతే బదిలీ వేటు తప్పదని అధికారులు చర్చించుకుంటున్నారు

రెవెన్యూ కార్యాలయంలో ప్రతి సమస్యకు కర్త, కర్మ, క్రియగా తహశీల్దార్ వహిస్తుంటారు. అయితే ఆదోని రెవెన్యూ కార్యాలయంలో మాత్రం ఓ అధికారి అన్ని తానై లావాదేవీలు చేస్తూ పూర్తిస్థాయిలో పైచేయి సాధిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ ఉన్నారా.. కిందిస్థాయి అధికారులే పూర్తిస్థాయిలో భాద్యతగా వ్యవహరిస్తారా.. అంటూ ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ అధికారి చెప్పిందే వేదం.. వినక పోతే తనకున్న రాజకీయ బలంతో బదిలీ వేటు తప్పదని కింది స్థాయి అధికారులు ఆరోపణలు చేస్తున్నట్లు సమాచారం. రెవెన్యూ కార్యాలయంలో ఆ అధికారి వ్యవహార శైలి చూస్తుంటే విద్యావంతులు, మేధావులు, రైతులు ముక్కున వేలు వేసుకుని ఆశ్చర్యానికి గురవుతున్నారు.

**ఆదోని రూరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త**

ఆ అధికారి హోదా చిన్నదైనప్పటికీ ఆయనకు ఉన్న రాజకీయ బలంతో తహశీల్దార్ కార్యాలయం లోనే చక్రం తిప్పుతున్నారంటే ప్రజా ప్రతినిధుల అండదండలు ఏమాత్రం ఉన్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఆదోనిలో తరచుగా భూ సమస్యలు తలెత్తుతున్నాయంటే ఇటువంటి అధికారుల స్వలాపము, వైఫల్యాలతోనే భూ సమస్యలు తలెత్తుతున్నాయనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఆ అధికారి పైసాయే పరమాత్మ అంటూ ముందడుగులు వేస్తున్నట్లు ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఆ అధికారి ప్రభుత్వ అధికారినా..లేక ప్రజా ప్రతి'నిధి'నా..అంటూ ప్రజా సంఘాల నాయకులు ఘాటుగా విమర్శిస్తున్నారు. ఏదేమైనప్పటికీ ఇటువంటి అధికారి పెద్దపట్టణంలో ఉండడం ప్రజలకే చేటు అని మేధావులు, విద్యావంతులు ఆరోపణలు చేస్తున్నట్లు సమాచారం. గ్రామ రెవెన్యూ అధికారిగా ఆదోనిలో భాద్యతలు చేపట్టి ప్రమోషన్ వచ్చినప్పటికీ స్థానం చలనం చెదరకుండ ఆదోని తహశీల్దార్ కార్యాలయం లోనే తిష్ట వేసుకుని కూర్చున్నాడంటే ఆయనకు రాజకీయ పలుకుబడి ఏ మేరకు ఉంటుందో ప్రజలు గమనిస్తున్నారనడంలో ఏమాత్రం సందేహం లేదని చెప్పవచ్చు. ఇటువంటి అధికారిపై ఉన్నతస్థాయి అధికారులు విచారణ చేపట్టి స్థాన బదిలీ చేపట్టి ఆదోని ప్రాంత ప్రజలకు అండగా నిలవాలని ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

**అవినీతికి పాల్పడుతున్న ఆ అధికారిని బదిలీ చేయాలి : నరసప్ప, రైతుసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు**

సామాన్య రైతులు పంటపొలాలకు పట్టాదారు పాస్‌పుస్తకం చేసుకోవాలంటే మండల స్థాయి అధికారి వద్దకే వెళ్లాలని విఆర్‌ఓలు చెప్పడం, ఆ అధికారికి చెయ్యితడిపితే తప్పరైతులకు న్యాయం జరిగే ప్రసక్తే లేదని, పట్టణ సరిహద్దుల్లో పొలాలకు రెడ్ మార్క్ పెట్టి కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిప్పుకున్న తర్వాత సెటిల్‌మెంట్‌కు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ అధికారికి రాజకీయ పలుకుబడి ఉండడంతో ఆయన చెప్పింది.. చేసిందే.. వేదమంటూ కార్యాలయంలో నియంత వైఖరితో విధులు నిర్వహించడం ప్రజలకే చేటు అని ఇటువంటి అధికారిపై విచారణ చేపట్టి తక్షణమే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

**ఎవరి విధులు వారు నిర్వహిస్తాం : వెంకటలక్ష్మి, తహశీల్దార్**

తహశీల్దార్ కార్యాలయంలో ఓ మండల స్థాయి అధికారి హవా నడుపుతాడు అనుకోవడం సరైన ధోరణి కాదని, తహశీల్దార్‌గా నా భాద్యతగా విధులు నిర్వహిస్తున్నాను. ఏ సమస్యలు ఉన్నా తహశీల్దార్ అంటూ ఒకరున్నారని ప్రజలు గమనించి సమస్యల పరిష్కారానికి వస్తున్న విషయం గమనించాల్సి ఉందన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో ఏ ఒక్కరు అవినీతికి పాల్పడినా ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పుకొచ్చారు.

# యుద్ధం మొదలైంది..!

**నందికొట్కూరు,ఆగస్టు 1,ప్రభాతవార్త:** యుద్ధం మొదలైంది ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరిగి ఆరు నెలలు కష్టపడాలని మనదే విజయమని, ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ వచ్చిన సైకో పాలనలో రాష్ట్ర సర్వనాశనం అయిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అన్నారు. మంగళవారం రాయలసీమలో ప్రాజెక్టుల సంధర్శనలో బాగంగా పగిద్యాల మండలం ముచ్చుమర్రి లిఫ్ట్ఇరిగేషన్ ప్రాజెక్టును సంధర్శించేందుకు వచ్చారు. మధ్యాహ్నం 1 గంటకు నందికొట్కూరుకు చేరుకున్న చంద్రబాబు ఆర్టీసీ బస్టాండు నుండి పటేల్ సెంటర్ వరకు అశేషజనం మధ్య రోడ్‌షో నిర్వహించారు. పటేల్ సెంటర్‌లో నాయకులు గజమాలతో సత్కరించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతు శ్రీశైలం ప్రాజెక్టు నుండి రాయలసీమకు సాగునీరు, త్రాగునీరు సమస్య లేకుండా చేసి జాతికి అంకితం చేశానని, బానకచెర్ల సాగునీటికి త్రాగునీరుకు గేట్‌వే లాంటిదన్నారు. 83లో యన్.టి.ఆర్. కృష్ణానది శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా ఎస్.ఆర్.బి.సి. తెచ్చి రాయలసీమను సస్యశ్యామలం చేశారని, సీమకు నీళ్ళు ఇస్తేనే మద్రాసు నీరు ఇస్తామని తేల్చిచెప్పిన వ్యక్తి ఎన్.టి.ఆర్.అని, గాలేరు,నగరి వరకు నీరు ఇవ్వాలని ఆయన తెలిపారన్నారు. రాష్ట్రంలో 69 నదులు ఉన్నాయని వెయ్యి టి.యం.సి.ల నీటిని నిలబెట్టి మూడువేల టి.యం.సి.లతో ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలని రూ.15,800కోట్లు అప్పట్లో కేటాయించామన్నారు. 68వేల కోట్లు ఖర్చు పెట్టామని, వై.యస్.ఆర్.సి.పి. కేవలం రూ.22వేల కోట్లు ఖర్చుపెట్టిందన్నారు, రాయలసీమకు అన్యాయం చేసిన సి.యం.జగన్ ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. 10 లక్షల కోట్లు అప్పు చేసి అవినీతికి పాల్పడ్డాడని, కర్నూలు నుండి పాతపట్నం వరకు 2500 కి.మీ మీ భాధ్యతను తెలియజేసేందుకు వచ్చానని వైకాపాను శాశ్వతంగా భూస్తాపితం చేసేందుకు సిద్ధం కావాలన్నారు. నాలుగునర ఏళ్ళు గడిచి పోయి ఆరు నెలలు మాత్రమే మిగిలాయని హామి ఇచ్చిన జాబ్ క్యాలెండర్, డియస్సీ, ఉద్యోగవకాశాలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఉన్న రాజధానిని ధ్వంసం చేసి మూడు రాజధానులు, కర్నూలులో న్యాయ రాజధాని కడతానని మోసం చేశాడని, ఎక్కడ కూడా గంప మన్ను వేయలేదు కాని రాజధానులు కడుతాడంట ఈ సైకో అని ఆయన విమర్శించారు. విధ్యుత్ చార్జీలు 8సార్లు పెంచాడని గతంలో నేను మిగులు విధ్యుత్‌తో చార్జీలు పెంచకుండా చేశామని, తిరిగి అధికారం చేపట్టగానే విధ్యుత్ చార్జీలు తగ్గిస్తామన్నారు. సైకో పాలనలో పరిశ్రమలు పారిపోయాయని, విమానాశ్రమం నేను నిర్మించి ప్రారంభిస్తే మరల బటన్ నొక్కాడని ఎద్దేవ చేశారు. మద్యం అమ్మకాలలో బ్రాండులేకుండా అమ్మి సొమ్ము చేసుకుంటున్నాడని, బటన్ నొక్కుడులో ప్రజలకు రూ.10లు పడితే తాడెపల్లి క్యాంపులో రూ.100లు పడుతాయన్నారు. తాము అధికారం చేపట్టగానే సూపర్-6 పథకాలు 3వంట సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సుప ప్రయాణం, బిసి చట్టం, అమ్మకు వందనం, విద్యార్థులకు 1500లు, 20 లక్షల ఉద్యోగాలు ఖచ్చితంగా ఖచ్చితంగా చేస్తామని ఆయన చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేనిఉమ, మాండ్ర శివానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గౌరుచరితారెడ్డి, మీనాక్షినాయుడు, జయనాగేశ్వర్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, కె.ఇ.ప్రభాకర్, కోట్ల సుజాతమ్మ, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెలరాజశేఖర్, గౌరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించాలి

**ఆస్పరి,ఆగస్టు 1,ప్రభాతవార్త**

వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించి నిలిచిపోయిన పనులు వెంటనే ప్రారంభించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం ఆలూరు నియోజకవర్గమని నిత్యం నీటి కోసం సైతం తుంగభద్ర దిగువ కాలువ మీద ఆధారపడి ప్రజలు జీవిస్తున్నారన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే వేదావతి ప్రాజెక్టు నిర్మాణమే ఏకైక మార్గమన్నారు. వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి 1942కోట్లతో ఆలూరు,హాలహర్వి,చిప్పగిరి,హొళగుంద మండలల్లో 80వేల ఎకరాలకు సాగునీరు, 250గ్రామాలకు తాగునీరు అందించవచ్చని నిపుణులు ఈ ప్రాజెక్టును రూపకల్పన చేశారన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులను మెగా కంపెనీకి కాంట్రాక్టు అప్పజెప్పారని మెగా కంపెనీ వారు రూ.120కోట్లు విలువ చేసే పైపులైన్ పనులు చేశారని అయితే ప్రభుత్వం కేవలం రూ.16కోట్లను మాత్రమే నాలుగున్నరేళ్లలో బిల్లులు చెల్లించి చేతులు దులుపుకున్నారన్నారు. దీనికారణంగా కాంట్రాక్టు పనులను అర్థాంతరంగా వదిలేసి వెళ్లిపోయారన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆస్పరి మండలంలో ఎటువంటి నీటి వనరులు లేవని ఈ మండలాన్ని వేదావతి ప్రాజెక్టు పరిధిలోకి చేర్చి మండల ప్రజలకు సాగు, తాగునీరు అందించాలని ఆలోచన పాలకులకు లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా వేదావతి ప్రాజెక్టు పరిధిలోకి ఆస్పరి మండలాన్ని చేర్చి న్యాయం చేయాలని కోరారు. అందులో భాగంగా ఈ నెల 3న నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సచివాలయాల ముందు ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్,రైతుసంఘం మండల అధ్యక్షులు అంజినేయ తదితరులున్నారు.

## నేడు బనగానపల్లెలో రక్తదాన శిబిరం

**బనగానపల్లె,ఆగస్టు1,ప్రభాతవార్త:** బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు దివంగత కాటసాని నాగార్జునరెడ్డి జయంతిని పురస్కరించుకుని బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆయన తనయుడు వైఎస్సార్‌సీపీ యువనాయకుడు కాటసాని ఓబుళరెడ్డి దివంగత కాటసాని నాగార్జునరెడ్డి ఘాట్ వద్ద విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం ఉదయం 9 గంటలకు రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందని ఆరోగ్యవంతులు అధిక సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేసి శిబిరాన్ని విజయవంతం చేయాలని యువనాయకుడు కాటసాని ఓబుళరెడ్డి కోరారు.

## మట్టిమిద్దె కూలీ రూ.5లక్షల ఆస్తి నష్టం

**బేతంచెర్ల,ఆగస్టు1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉసేనాపురంలో ఎడతెరిపిలేని వర్షాలతో మట్టిమిద్దె కూలి దాదాపు రూ.5లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితుడు ఎం.సుబ్బారెడ్డి మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు. తన జీవనోపాధి కై మట్టిమిద్దెలో పిండిమిషన్,[illegible] మిషన్ అమర్చుకుని జీవనం సాగించేవాడినని వర్షాల కారణంగా మట్టిమిద్దె కూలి పడటంతో రెండు మిషన్లకు సంబంధించిన పరికరాలన్నీ నాశనమయ్యాయని వాటి వల్ల దాదాపు రూ.5లక్షల నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

## గోరుకల్లు రిజర్వాయర్ వాటర్‌గ్రిడ్ పనులను పరిశీలించిన ప్యాపిలి మండల ప్రజాప్రతినిధులు

**బేతంచెర్ల,ఆగస్టు1,ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి నియోజకవర్గానికి శాశ్వత తాగునీటి పరిష్కారానికై మంజూరు చేయించిన గోరుకల్లు రిజర్వాయర్ వాటర్‌గ్రిడ్ పనులను మంగళవారం ప్యాపిలి మండల ప్రజాప్రతినిధులు పరిశీలించారు. మండల పరిధిలోని బుగ్గానిపల్లె రైల్వేస్టేషన్ సమీపంలో జరుగుతున్న వాటర్‌గ్రిడ్ పంప్‌హౌస్ పనులను వారు పరిశీలించడం జరిగింది. త్వరితగతిన పనులు జరుగుతుండడం పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా తాగునీటి కోసం డోన్, బేతంచెర్ల కంటే ప్యాపిలి మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని శాశ్వతంగా పరిష్కరించేందుకు అపరభగీరథునిలా వాటర్‌గ్రిడ్ ద్వారా శాశ్వత తాగునీటి పరిష్కారానికి ఆర్థిక మంత్రి కృషి చేయడం హర్షణీయమన్నారు. వాటర్‌గ్రిడ్ పనులు పూర్తి అవ్వగానే ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గతంలో ఎంతో మంది డోన్ నియోజకవర్గం నుండి కేంద్రస్థాయి నుండి రాష్ట్రస్థాయిలో ఉన్నత మంత్రి పదవులు చేపట్టినప్పటికి ప్రజల కష్టాలను, నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టిపెట్టిన పాపానపోలేదని ఆర్థిక మంత్రి చేపట్టిన అభివృద్ధి పనులను ప్రతిఒక్కరు గుర్తించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి ,జెడ్పిటీసీ బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పండ్ల తోటలపై రైతులు ఆసక్తి చూపాలి

**గోనెగండ్ల ఆగస్టు 1 ప్రభాతవార్త**

రైతులు ఆర్థికంగా ఎదగాలంటే పండ్ల తోటలపై ఆసక్తి చూపాలని ఏపీవో మహమ్మద్ బాషా అన్నారు. మంగళవారం గోనెగండ్ల మండల పరిధిలోని గంజహళ్లి, బైలుప్పల గ్రామంలో జరుగుతున్న ఉపాధిపనులను ఆయన పరిశీలించారు. ఈ పనులకు రోజుకు ఎంత మంది కూలీలు హాజరవుతున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చేపడుతున్న పనులను ఉపాధి కూలీలు హాజరవాలని కోరారు. వలసల నివారణ కోసం ప్రతి గ్రామంలో ఉపాధి పనులు చేపడుతున్నామన్నారు. ప్రతి కూలీ బ్యాంక్ అకౌంట్ బుక్కుకు ఆధార్‌కార్డు, జాబ్ కార్డు లింక్ చేసుకోవాలన్నారు. ప్రతి రోజు ప్రతి ఉపాధి కూలీకి రూ.256 కూలీ పడేలా పని చేయాలని సూచించారు. రైతులు పండ్ల తోటల పట్ల ఆసక్తి చూపాలని మామిడి, మునుగ తదితర పంటలు సాగు చేసుకోవాలని కోరారు. పండ్ల తోటలను పరిశీలించి వాటికి వచ్చే రోగాలకు ఏ మందులు వాడాలి అనే విషయాన్ని పండ్ల తోటలను సాగు చేసిన రైతులకు వివరించారు. ఉపాధి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## చలో కర్నూలుకు తరలిన విద్యుత్‌శాఖ జేఏసీ

పత్తికొండ,ఆగస్టు1,ప్రభాతవార్త: విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని విద్యుత్‌శాఖ జేఏసీ నాయకులు కె.చెన్నయ్య, లక్ష్మన్న, ఎం.సి.చెన్నయ్యల ఆధ్వర్యంలో కార్మికులు చలో కర్నూలు కార్యక్రమానికి మంగళవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఏలను చెల్లించాలని, విద్యుత్‌శాఖలో 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించాలని, గ్రేడ్-2 జూనియర్ లైన్‌మెన్లను రెగ్యులర్ చేయాలని, ఈపీఎఫ్ నుండి జీపీఎఫ్‌కు మర్చాలని, పీఆర్సీ కూడా పెంచాలని, 2020 నుండి 2023 వరకు పెండింగ్‌లో ఉన్నా బకాయిలను వెంటనే చెల్లించాలనే డిమాండ్లతో కర్నూలు కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాకు తరలివెలుతున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగికి భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం విద్యుత్‌కార్మికులను, ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని వారు అన్నారు. విద్యుత్‌శాఖలో కార్మికులు రాత్రిపగలనకా ప్రజల అవసరాల కోసం ఎంతో శ్రమిస్తున్నారని వారు అన్నారు. ఇలాంటి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు. ఉద్యోగ భద్రత కల్పించేంతవరకు, కార్మికుల వివిధ డిమాండ్లను పరిష్కరించేంతవరకు దశలవారిగా ఆందోళన చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## బాల బాలికలు దేశ భక్తిని పెంపొందిచుకోవాలి

**గోనెగండ్ల ఆగస్టు 1 ప్రభాతవార్త**

ప్రస్తుతం సమాజంలో బాలబాలికలు దేశభక్తిని పెంపొందించుకోవాలని క్రమశిక్షణతో మెలగాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మన్సూర్ కోరారు. మంగళవారం స్కౌట్ స్కార్ఫ్‌డే సందర్భంగా చిన్నమరివీడులో ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కౌట్ యొక్క ఉద్దేశాలను విద్యార్థిని విద్యార్థులకు ఆయన వివరించారు. చిన్నతనం నుంచే మంచి క్రమశిక్షణ, మంచి నడవడికను పెంపొందించుకోవాలని నవభారత సమసమాజ సేవకులుగా తీర్చబడాలని కోరారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఉపాధ్యాయులకు విద్యార్థులు గౌరవ స్కౌట్ స్కార్ప్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇబ్రహీం, లక్ష్మయ్య, విజయ్, కృష్ణ, సాహెరాబాను, షావుల్లా, రహీమ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిద్రలేవని సచివాలయ సిబ్బంది

**పెద్దకడుబూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరులో స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం ముందున్న పెద్దకడుబూరు సచివాలయం-1 ఉదయం 11.30గంటల సమయం అయినా అధికారులు రాకపోవడంతో పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు నిరాశగా వెనుదిరిగారు. ఉదయం 10గంటలకు వచ్చిన ప్రజలు 11.30గంటలైనా సచివాలయ సిబ్బంది ఎవ్వరు రాకపోవడంతో ప్రజలు గంటల తరబడి అధికారుల కోసం వేచిచూడక తప్పలేదు. ప్రతిరోజు సచివాలయం 12గంటల సమయానికి తెరుచుకుంటుందని ఉన్నతాధికారులు దృష్టి సారించి సరైన సమయానికి సచివాలయ సిబ్బంది హాజరయ్యే

## రామాలయంలో అధికశ్రావణ మాసం విశేష ధనలక్ష్మీపూజ

**నంద్యాల టెక్కె, ఆగస్టు 1, ప్రభాతవార్త:** నంద్యాలపట్టణంలోని రామాలయంలో మంగళవారం అధిక శ్రావణమాసం పౌర్ణమి సందర్భంగా విశేష ధనలక్ష్మీ పూజ కార్యక్రమాన్ని భగవత్‌సేవా సమాజ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వస్థశ్రీ శోభాకృత నామసంవత్సరం శుక్లపక్షం వర్షరుతువు అధిక శ్రావణమాసం పురస్కరించుకొని సంజీవనగర్ రామాలయంలో వెంకటేశ్వరస్వామివారికి విశేష ధనలక్ష్మీ పూజ నిర్వహించారు. ఈసమాసంలో పూజ చేస్తే అధిక ఫలితం ప్రాప్తిస్తుందని తెలిపారు. ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి వచ్చే అధికమాసం ఈసంవత్సరం అధిక శ్రావణమాసంలో వచ్చిన ముహూర్థాన సమస్త రుణబాధలు తొలగడానికి, ఆర్థిక అభివృద్ధికి సర్వమంగళంలు కలిగించు మంగళవారం లోకకళ్యాణం కోసం నిర్వహించే విశేష ధనలక్ష్మీపూజ అందరికి శుభాశీస్సులు కలుగుతాయని భగవత్‌సేవా నిర్వాహకులు సముద్రాల సూరయ్య, వంకదార మధుసూధన్‌రావు, మాఘం గురుప్రసాద్, దేవరశెట్టి శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని మహిళలు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తితో తీర్థప్రసాదాలు గైకొన్నారు.

## పార్టీకోసం కష్టపడి పనిచేయి

**– సముచితస్థానం లభిస్తుంది – తాతిరెడ్డికి చంద్రబాబు భుజం తట్టి హామి**



**నంద్యాల విద్య, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం నంద్యాల జిల్లాలోని ప్రాజెక్టుల పరిశీలనార్థం వచ్చారు. ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో నంద్యాల జిల్లా టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఇటీవల సుమారుగా వందల కార్లలో బయలుదేరి టిడిపిలో చేరిన అడ్వకేట్, మాజీ లీగల్‌సెల్ అధ్యక్షులు తాతిరెడ్డి తులసిరెడ్డి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి అధ్వర్యంలో కాంట్రాక్టరు మండ్ల గుర్రప్ప, మాజీ కౌన్సిలర్ చింతల సుబ్బరాయుడు, పెసరవాయి ఉశేన్‌సా, రామకృష్ణయాదవ్, రామయ్యయాదవ్, జూనియర్ న్యాయవాదులు పిపిఆర్ అసోసియేట్ సభ్యులు అధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తాతిరెడ్డి తులసిరెడ్డిని ఉద్దేశించి కష్టపడి పార్టీ కోసం పనిచేయి మీ భవిష్యత్తుక భరసా హామి ఇస్తున్నట్లు పేర్కొన్నారు. స్వాగతం పలికిన వారిలో పలువురు ఉన్నారు. సభలకు వస్తున్న ప్రజలను చూసి వైసీపీ నాయకులోల గుబులు రేపుతుందని ఆయన పేర్కొన్నారు.

## భూమా అధ్వర్యంలో వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిక

**– భవిష్యత్తుకు గ్యారెంటీతో టిడిపికి ప్రజల్లో బలం**



**నంద్యాల, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామిలన్ని ప్రభుత్వం వస్తేనే నెరవేరుస్తామని భవిష్యత్తు గ్యారెంటీ పథకం ప్రజల్లోకి చొచ్చుకెళ్లిందని ఈపథకం పట్ల మహిళలు, నిరుద్యోగులు, రైతులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. గోస్పాడు మండలం సాంబవరం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామ టిడిపి నాయకులు సోమ మద్దిలేటిరెడ్డి అధ్వర్యంలో కుటుంబాలు వైసీపీ నుండి టిడిపిలో చేరారు. 12 సంవత్సరాల నుండి వైసీపీ పార్టీలో ఉన్న పరదేశి రంగమ్మ, హరిబాబు, అంకన్న, నరసింహాతో పాటు మరికొన్ని కుటుంబాలు టిడిపి పార్టీ తెచ్చిన మేనిఫెస్టోలోని పథకాలు నచ్చి చేరారు. వీరికి భూమా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా రోడ్డు సౌకర్యాలు లేవన్నారు. ప్రజలపై నిత్యావసర సరుకుల రేట్లు, కూరగాయల రేట్లు భారీగా పెరిగాయన్నారు. ప్రజలపై పన్నులభారం వేసి ఆర్థికంగా చితికిపోయే విధంగా చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిపార్టీని గెలిపించుకొని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును కూర్చోబెట్టెందుకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో సిరన్న, ఆదినారాయణ, ఎం కృష్ణాపురం బాలీశ్వర్‌రెడ్డి, చింతకుంట్ల జయసింహారెడ్డి, తెలుగుయువత అధ్యక్షులు సోమ కుమార్‌రెడ్డి, ఐటిడిపి అధ్యక్షులు నాగార్జున్‌రెడ్డి, రాంపల్లె రామిరెడ్డి, కౌన్సిలర్ మాబువలి, గోవిందరెడ్డి, లక్ష్మీరెడ్డి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల నియమాకాల్లో రాజకీయ జోక్యం తగ్గించాలి

**నంద్యాల మున్సిపల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఆశా వర్కర్ల నియమకాల్లో రాజకీయ జోక్యం తగ్గించి ప్రభుత్వమే నియమకాలు చేపట్టాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాలవెంకట్, రమణ కుమారిలు తెలిపారు. మంగళవారం పట్టణంలోని వివిధ పిహెచ్‌సిలలో జరిగిన ఆశా డే కార్యక్రమాలకు పాల్గొని మాట్లాడారు. పనిభారం తగ్గించాలని, సంబంధం లేని పనులు చేయించరాదని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన కటుంబాలకు నియమకాల్లో ప్రాధాన్యత కల్పించాలన్నారు. రూ.10 గ్రూప్ ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆశా కార్యకర్తలతో వ్యాక్సిన్ కార్యియర్లు మోయించరాదని పేర్కొన్నారు.

## నవరత్నాలే వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపుకు ధీమా

**ఆళ్లగడ్డ, ఆగస్టు 1, ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలు అందుకుంటూ ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. మంగళవారం ఆళ్లగడ్డ టౌన్ 4వ సచివాలయ పరిధిలోని గాయత్రి వీధి రామకృష్ణ నగర్, మైకేల్ వీధిలో గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో నవరత్న పథకాలే వైయస్‌సీపీ పార్టీని విజయతీరాలకు చేరుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తు వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదేశించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్వేసిలో పొలంబడి కార్యక్రమం

**గడివేముల, ఆగస్టు01, ప్రభాతవార్త ;** మండలంలోని దుర్వేసి గ్రామంలో వరి పంటపైన పొలంబడి కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి చేత నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా పంటకు ముందు చేసేటువంటి కార్యక్రమాలైన గ్రామసభ, పంట యాజమాన్యంలో లోపాలను గుర్తించుట, 30 మంది రైతులను 25 ఎకరాల్లో 5 గ్రూపులుగా ఎంపిక చేసి వారి యొక్క ఖర్చు లాభాల నిష్పత్తిని కనుగొనుట ఈ ఖరీఫ సీజన్‌కి గడివేముల మండలంలో వండుట్ల గ్రామంలో పత్తి పంటపైన ఎంపీఈఓ మాధవి ఈ కార్యక్రమాన్ని 14 వారాలపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. విత్తనం నుంచి విత్తనం వచ్చేంతవరకు పొలంలో చేసేటువంటి కార్యక్రమాలు అన్ని కూడా ఇందులో వస్తాయన్నారు. ఈ కార్యం క్రమంతో తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులు పొందేందుకు సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ వ్యవసాయ సలహామండలి మెంబర్, రైతులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

**ఆదోనిటౌన్, ఆగస్టు01, ప్రభాతవార్త ;** తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐఎంఏ సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ గోపీనాథ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరియు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిలో ర్యాలీ చేస్తూ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయన్నారు. తల్లిపాలను బిడ్డకు పట్టించడం ద్వారా బిడ్డ మెదడు వికసించడంతో పాటు శిశువు సమతుల్యమైన ఆహారం అందుతుందన్నారు. తల్లిపాలతో బిడ్డకు అవసరమయ్యే విటమిన్లు పుష్కలంగా లభిస్తాయన్నారు. తల్లిపాలలో లాక్టోజ్ ఉండడంతో క్యాల్షియం నిల్వాలు పెరుగుతాయన్నారు. బిడ్డ రక్తహీనత బారినపడకుండా కాపాడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్లు డాక్టర్లు క్రిష్ణమూర్తి, హరీష్, ఉషారావు, ఈసీ మెంబర్లు, డాక్టర్ ఉషశ్రీ, సూరదాస్, రఘునాథ్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ధర్మారెడ్డి, రీజియన్ చైర్మన్ ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

## గుడిపాడులో ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలు

**మిడుతూరు, ఆగస్టు01, ప్రభాతవార్త ;** మండలంలోని గుడిపాడు గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాఇ. ఈ సందర్భంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ధార్మిక చింతనను వ్యాప్తి చేయుటకు తిరుమల తిరుపతి దేవస్థానములు గ్రామగ్రామాన ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాలుగు రోజుల కార్యక్రమాల్లో భాగంగా మొదటిరోజు జయదేవానందస్వామిచే శ్రీమద్రామాయణంపై ప్రవచనం జరిగింది. బుధవారం మహాభారతం, గురువారం శ్రీమద్భగవద్గీత, శుక్రవారం ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక భజన మండలి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ధార్మిక మండలి సభ్యులు ఆరవేటి రమేష్, గ్రామపెద్దలు కొప్పుల శంకర్‌రెడ్డి, అర్చకులు చిదంబరయ్య, భజనమండలి సభ్యులు కె.లింగారెడ్డి, బూపనపాటి శంకర్‌రెడ్డి, వి.లక్ష్మన్న, ఎస్.ఎల్లస్వామి, ఎస్.లక్ష్మిరెడ్డి, జి.శ్రీనివాసులు, సుంకులమ్మ, రమణమ్మ, లక్ష్మిదేవితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతుల కోసం అందిస్తున్న ఉచిత విద్యుత్‌ను సద్వినియోగము చేసుకోండి

**కోవెలకుంట్ల,అగస్టు 1,ప్రభాతవార్త**

మన ముఖ్యమంత్రలి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతని అందుకే ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి రైతులకు ఉచితంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నారుదానికి రైతులు సద్వినియోగము చేసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాభరత్‌కుమారరెడ్డి కోరారు. మంగలవారమ కోవెలకుంట్ల మండలంలోని సొదరదిన్నె గ్రామంలోని అర్‌బికెలో చైర్మన్ అద్యక్షతన రైతులతో ముఖాముఖి కార్యక్రమము నిర్వహించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ మన ప్రభుత్వం అదికారములోకి వచ్చిన పిదప రైతుల కోసం ముఖ్యమంత్రి అనునిత్యము శ్రమిస్తున్నాడని చెప్పారు. ముఖ్యంగా రైతుల కోసం రైతు భరోసా ఉచితంగా నాణ్యమైన విద్యుత్, యాంత్రీకరణ పరికరాలు అందించడము జరుగుతుందని చెప్పారు వీటిని అన్నింటిని రైతులు సద్వినియోగము చేసుకోవాలని కోరారు. అలాగే ఈ ఏరియాలో రైతులు ఎదర్కొంటున్న ఏవైన సమస్యలుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెల్లి పరిస్కరిస్తామనిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ సుదాకరు, ఎఓ నిరంజన్ వెటర్నరీ ఎడిఓ తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం పెట్టని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి

**ఆదోని రూరల్,ఆగస్టు 1,ప్రభాతవార్త**

ఆదోని డివిజన్‌లోని హాస్టల్స్‌లో మెనూ ప్రకారం భోజనం పెట్టని హాస్టల్ వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని డిఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్, డివిజన్ అధ్యక్షుడు హరికృష్ణలు డిమాండ్ చేశారు. మంగళవారం డిఎస్‌ఎఫ్ ఆద్వర్యంలో ఆర్ట్స్ కళాశాలలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ డివిజన్‌లో ఉన్నటువంటి హాస్టల్స్‌లో ప్రభుత్వ నియమ, నిబంధనలు తుంగలో తొక్కుతూ మెనూ ప్రకారం అన్నం పెట్టకుండ విద్యార్థుల కడుపులు కాలుస్తున్న వర్కర్స్ అండ్ వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్‌లో ఉన్న సమస్యలు విద్యార్థులు ఎక్కడ బయట చెప్తారోనని హాస్టల్ విద్యార్థులను వర్కర్స్‌తో భయపెడుతూ తల్లిదండ్రులు, విద్యార్థులను అసభ్యకరంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే హాస్టల్‌లో పనిచేస్తున్న వర్కర్స్, వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. డిఎస్‌ఎఫ్ నాయకులు సురేష్, వరుణ్, సాయి, విక్రమ్, వాసు, హనుమంతరెడ్డి, నాగరాజు తదితరులున్నారు.

## వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లు పెట్టాలి

**హొళగుంద,ఆగస్టు 1,ప్రభాతవార్త**

వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పక్కీరప్ప మాదిగ అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 6న ఆదోనిలో జరిగే మాదిగల విశ్వరూప సన్నాహక మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథులుగా మందాకృష్ణ మాదిగ వస్తున్నట్లు తెలిపారు. కావున ఉమ్మడి కర్నూలు జిల్లా, ఆదోని నియోజకవర్గ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ ప్రజలందరు భారీ ఎత్తున పాల్గొని విశ్వరూప సన్నాహక మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ద్వారా పిలుపునిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెంచప్ప, సీనియర్ నాయకులు మల్లికార్జున, సిద్దప్ప, బసప్ప, నాగరకన్వి వెంకటేష్, గజ్జహళ్లి ఎల్లప్ప, జాకోబ్, నగేష్ తదితరులున్నారు.

## కర్ణాటక ఉపముఖ్యమంత్రిని శివకుమారును కలిసి వైసిపిరాష్ట్ర అదినపు కార్యదర్శి

**కోవెలకుంట్ల,అగస్టు 1,ప్రభాతవార్త :** రాష్ట్ర వైసిపి అదనపు కార్యదర్శి గుండము సూర్యప్రకావ్‌రెడ్డి శ్రీకాళహస్తి ఎంఎల్ఎ మధుసూదన్‌రెడ్డి కర్ణాటక ఉపముఖ్యమంత్రి శివకుమారు మంగళవారము మర్యాద పూర్వకముగా కలిశారు. సంజామల మండల కేంద్రానికి చెందిన గుండం సూర్యప్రకావ్‌రెడ్డి అయన సహచర మిత్రుడు చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి శాసన సభ్యులు అయిన బియ్యపు. మధుసూదన్‌రెడ్డిలు కలిసి కర్ణాటక ఉపముఖ్యమంత్రి శివకుమారును కలిసి పూలమాల వేసి, శాలువ కప్పి అయనను సన్మానించారు.

## మహిళలు ఋణాలను సకాలంలో చెల్లించాలి

**మంత్రాలయం,ఆగస్టు 1,ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లోని పొదుపు మహిళలు తీసుకున్న ఋణాలను సకాలంలో చెల్లించాలని ఏపిఎం జయశ్రీ అన్నారు. మంగళవారం స్థానిక వైకెపి కార్యాలయంలో ఉన్నతి ఋణాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ మండలంలోని ఎస్‌సి, ఎస్‌టి పొదుపు మహిళలు ఉన్నతి ఋణాలలో భాగంగా సుమారు రూ.10 లక్షలు ఋణాలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ ఋణాలను సకాలంలో చెల్లిస్తే వారికి సున్నావడ్డీ పథకం వర్తిస్తుందన్నారు. కావున మహిళలు ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో ఋణాలను చెల్లించి మహిళాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామైక్య సంఘం లీడర్లు, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## నేడే మద్దూరులో వీరజవాన్ సిరిగిరి సరేంద్ర అంత్యక్రియలు

**నందికొట్కూరు,ఆగస్టు 1,ప్రభాతవార్త:** దేశం కోసం ప్రాణాలు అర్పించిన లాంచ్‌నాయక్ సిరిగిరి సురేంద్ర అంత్యక్రియలు నంద్యాల జిల్లా మద్దూరు గ్రామంలో ఈ నెల 2వ తేదీన అంత్యక్రియలు జరుగుతున్నాయని వీరసైనికునికి నివాళీలు అర్పించుటకు రెండు జిల్లాలోని పరిసర ప్రాంత ఎక్స్ ఆర్మీ సభ్యులు హాజరు కావాలని వెటెరన్ జాతీయ జనరల్ సెక్రటరీ ఎన్.శ్రీనువాసులు తెలిపారు. గత నెల 31న సిరిగిరి సురేంద్ర(6గార్డ్స్ రెజిమెంట్) 46వ రాష్ట్రీయ రైఫిల్(బారాముల్లా సెక్టర్‌లో) విధులు నిర్వహిస్తూ ఉగ్రవాదుల మధ్య జరిగిన దాడులలో దేశం కోసం పోరాడి వీరణం మరణం పొందారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమరవీరుల సైనికుల కుటుంబాలను ఆదుకోవాలని వెటరన్స్ ఆర్గనైజేషన్ సభ్యుల తరుపున కోరుతున్నామని ఆయన తెలిపారు.

## హనవాలు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పరిశీలించిన జనసేన బృందం

**ఆదోని రూరల్,ఆగస్టు 1,ప్రభాతవార్త**

మండల పరిధిలోని హనవాలు గ్రామంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను జనసేన బృందం మంగళవారం పరిశీలించింది. ఈ సందర్బంగా జనసేన మండల నాయకులు ఎం తాహెర్‌వలి మాట్లాడుతూ హనవాలు, జి హోసల్లి, కడితోట గ్రామాలతో పాటు కౌతాళం మండలంలోని ఎరిగేరి, తోవి గ్రామాలకు కూడా ఇక్కడి నుండే తాగునీరు సరఫరా కావాల్సి ఉందన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఈ ఐదు గ్రామాల ప్రజలకు తాగునీరు లేక రెండు నెలల నుండి ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే ఈ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ గుత్తేదారులను తొలగించాలని డిమాండ్ చేశారు. తాగునీటితో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎల్ఎల్‌సి కాలువ ప్రవహిస్తున్నప్పుడు నీరును నిల్వ చేసుకోవడంలో ప్రతిసారి నిర్లక్ష్యం చేస్తున్న గుత్తేదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఆర్‌డబుల్యఎస్ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి వారిపై చర్యలు తీసుకోవాలని అలాగే వారికి రెండోసారి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కాంట్రాక్టర్ ఇవ్వకుండ ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు శాంత, రాము, మల్లికార్జున, మహబూబ్‌భాషా, జయరాజ్, నరసన్న తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల సాగు ద్వారా వందశాతం సబ్సిడి

**నందికొట్కూరు,ఆగస్టు 1,ప్రభాతవార్త:** రైతులు పండ్ల తోటల సాగు ద్వారా వందశాతం సబ్సిడిని పొంది మంచి లాభాలు సాధించ వచ్చునని జిల్లా అంబుడ్స్ పర్సన్ డా.ఆర్.సురేంద్రకుమార్ తెలిపారు. మంగళవారం మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా వడ్డెమాను, కోనేటమ్మపల్లి, 10.బొల్లవరం గ్రామాలలో చేపట్టిన కొబ్బరి, చీని, నిమ్మ తోటలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సంధర్బంగా ఆయన రైతులకు అంతర పంటలు, మొక్కలసంరక్షణ గురించి సలహాలు సూచనలు చేశారు. ఏపిఓ అలివేలు మంగమ్మ, ఈసి షబానా, టిఏ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే మండల సర్వసభ్య సమావేశం

**కొత్తపల్లి, ఆగష్టు 1,ప్రభాతవార్త:** ఈ నెల 2వ తేదీన కొత్తపల్లి మండల సర్వసభ్య సమావేశం యం.పి.పి.కుసుమలత అధ్యక్షతన జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ది అధికారి మేరీ ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు హాజరవుతాని కావున సంభంధిత అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆమె తెలిపారు.

## నియోజకవర్గాన్ని అభివృద్ధి
# పథంలో నడిపిస్తున్నారు



**ప్యాపిలి ఆగస్టు1(ప్రభాతవార్త):** డోన్ నియోజకవర ం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామిరెడ్డి, ఏపి ఐసిసి డైరెక్టరు బోరెడ్డి పుల్లారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డిలు అన్నారు. డోన్ నవనిర్మాణయాత్రలో భాగంగా మంగళవారం ప్రజా ప్రతినిధులు నియోజకవర్గంలోని గ్రామాలలో ఇంటింటికి తాగునీటిని అందించడానికి 300 కోట్లతో గోరుకల్లు రిజర్వాయర్ నుండి చేపట్టిన వాటర్‌గ్రిడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్‌లో నిర్మించిన నగరవనం, వందకోట్లతో నిర్మిస్తున్న వందపడకల ఆసుపత్రి, గురుకుల పాఠశాల, వెంగళాంపల్లె చెరువు వద్ద టూరిజం అభివృద్ధి పనులు, హుసేనాపురంలో 16కోట్లతో నిర్మిస్తున్న వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల, షెప్పర్డ్ ట్రైనింగ్ కేంద్రాన్ని పరిశీలించినట్లు వివరించారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 2500 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్న బుగ్గన చేసు ్తన్న కృషి అబినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్పీటిసిలు, ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## జిల్లాలో 81కుష్టు వ్యాధి కేసుల నిర్ధారణ



**చాగలమర్రి, ఆగస్టు1, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా జూన్ 26 నుంచి జూలై 30 వరకు ప్రత్యేకంగా జరిపిన సర్వేలో 53 కుష్టు వ్యాధి కేసులు నిర్ధార ణ అయ్యాయని ఏప్రిల్,మే నెలల్లో 28 కేసులు మొత్తం 81 కేసులు నిర్ధారన అయ్యాయని జిల్లా అడిషనల్ డీఎం అండ్ హెచ్‌వో శారదబాయి తెలి పారు.చాగలమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె మంగళవారం తనిఖీ చేశారు.అనం తరం ఏఎన్ఎంలు,ఆశావర్కర్లతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా 81 కుష్టు వ్యాధి కేసులు నమోదయ్యాయని సర్వేలో నిర్ధారణ కుష్టు వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వాసుపత్రుల్లో చికిత్సలు ప్రారం భిస్తున్నామని తెలిపారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీపీఎంవో ప్రసాద్,వైద్యురాలు అంజలి,హెల్త్ సూపర్‌వైజర్ రామలింగారెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఉద్యోగికి పదవి విరమణ సహజం

**- సహకార సంఘం ముగ్గురు ఉద్యోగులు పదవీవిరమణ**

**- ఘనంగా సత్కరించిన సహకార సంఘం ఉద్యోగులు**



**నంద్యాల క్రైం, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ప్రతి ఉద్యోగికి పదవి వీరమణ సహజమని జిల్లా సహకార సొసైటి అధికారి ఈ విజయకుమారి, పి ఇన్నయ్య, డిఎల్‌సిఓ బి మల్లిఖార్జున గౌడ్, ఎస్‌డిఎల్ సిఓ డోన్‌లు పేర్కొన్నారు. మంగళవారం జరిగిన జెవిఆర్ నగర్‌లోని సహకార సంఘం ఫంక్షన్‌హాల్‌లో బి విజయకుమారి, ఇన్నయ్య, బి మల్లిఖార్జున గౌడ్‌ల పదవి వీరమణ ఫంక్షన్ ఘనంగా ఆశాఖ ఉద్యోగులు ఘనంగా పూలమాలలతో, బోకేలతో సత్కరించి విడ్కోలు పలికారు. ఉద్యోగంలో చేరినప్పుడు సంతోషం విధి నిర్వహణలో సేవలుచేయడం ఎంతో సంతృప్తి నిచ్చిందని రిటైర్డు అయిన ముగ్గురు అధికారుల సేవలను వారు కొనియాడారు. ఈసందర్భంగా విజయకుమారి మాట్లాడుతూ 1995లో సహకార సంఘం ఉద్యోగిగా చేరానని అప్పుడినుంచి అంచెలంచలుగా ఎదిగి డిసిఓ స్థాయికి చేరుకున్నానని విధి నిర్వహణలో సహచర ఉద్యోగులు నాకు ఎంతో సహకరించారు. పనిఒత్తిడి వల్ల కిందిస్థాయి ఉద్యోగుల మనసు నొప్పించి వుంటే క్షమించమని అవేదనతో చెప్పారు. ఇంకా 8 సంవత ్సరాలు సర్వీసు ఉన్నప్పటికి ఆరోగ్యరీత్యా స్వచ్చందంగా పదవివీరమణ చేయాల్సి వస్తుందని ఇంతమంది మధ్యన నా పదవీవిరమణ జరుపుకోవడం ఎంతో ఆనందం, బాధగా ఉందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నూతనంగా నంద్యాల డిసిఓగా బాధ ్యతలు చేపట్టిన పి వెంకటసుబ్బయ్య, వెంకటకృష్ణుడు, రామాంజనేయులు సహచర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కచ్చితమైన ఓటర్ల జాబితాను తయారుచేయండి



**నందవరం, ఆగస్టు 1, ప్రభాతవార్త:** కేంద్ర ఎన్నికల సంఘం అదేశాల మేరకు జరుగున్న ఓటర్ల జాబితా సర్వే పకడ్బందిగా నిర్వహించాలని సబ్‌కలెక్టరు అభిషేక్ కుమార్ అన్నారు. మంగళవారం మండల రెవిన్యూ కార్యాలయంలో బూత్ స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అందుకోసం ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను రూపొందించాలని అధికారులను ఆయన అదేశించారు.రోజువారి నిర్దేశిత లక్ష్యాలు చేరుకొని పారదర ్శక ఓటర్ల రూపకల్పనకు కృషిచేయాలన్నారు. ఈసందర ్భంగా ఆయన మాట్ల ్డుతూ ఎన్నికల నిర్వహణ పూర్తి అయ్యేవరకు అధికారులు నిబద్దతతో పనిచేయాలన్నారు. జనవరి 2023 నాటికి 18 సంవత ్సరాలు వయసు నిండిన ప్రతి యువతీ యువకులను గుర్తించి గరుడ అఫ్ లేదా ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేయాలని ఇందుకు బిఎల్‌ఓలు ఇంటింటికి తిరిగి 18 సంవత ్సరాలు నిండిన వారిని గుర్తించాలని అదేశించారు. అదేవిధంగా ట్రాన్స్ జండర్స్‌ను గుర్తించి వారిని సైతం ఓటరు జాబితాలో నమోదు చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో ప్రముఖల పేర్లు తప్పిపోకుండా చుసుకోవాలని ఒకవేళ లేనట్లయితే వారి పేర్లు నమోదు చేయాలని తెలిపారు. ్రపతి పోలింగ్‌స్టేషన్ రేఖాంక్షలు మరియు అక్షంశాలు తప్పనిసరిగా క్యాప్చర్ చేయాలని సూపర్‌వైజర్లు ఈవిషయాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని అదేశించారు. ప్రతి సూపర్‌వైజర్ వారి పరిధిలో కనీసం 10 పోలింగ్ కేంద్రాలను సందర్శించి అన్ని అంశాలను పరిశీలించి అర్హత ఉన్న వారందరు ఓటరు జాబితాలో నమోదు అయినది లేనిది పరిశీలించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ నిత్యానందరాజు, మండల పరిషత్ అధికారి దశరథ రామయ్య, డిపూ ్యటి తహశీల్దార్ రఘువీరా, సూపర్‌వైజర్లు, బిఎల్‌ఓలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## దోమల నివారణ ఫ్యాగింగ్

**కోవెలకుంట్ల,ఆగస్టు 1,ప్రభాతవార్త :** వర్షా కాలము కావడముతో దోమలు అధికము అయ్యాయని వాటిని నివారణకు ఫ్యాగింగ్ చేస్తున్నామని ఈఓ గోపినాద్ చెప్పారు. మంగళవారము అయన పంచాయితీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుతము వర్షాలు కురుస్తున్నాయని దీని వల్ల దోమలు అధికము అయ్యాయన్నారు. వాటిని నివారించి ప్రజలను రోగాల నుండి కాపాడటానికి ప్రతి రోజులు సాయంత్రము అన్ని వీదుల్లో ఫ్యాగింగ్ చేస్తున్నామని చెప్పారు. అందులో బాగంగా ప్రభుత్వం అసుపత్రి రీడింగ్ రూం, స్వామినగరు, కోళ్లఫారము వీదుల్లో ఫ్యాగింగ్ చేశామని చెప్పారు. ఈఫ్యాగింగ్ చర్యలు అనునిత్యము చేపట్టడము జరుగుతుందని చెప్పారు.

## గ్రామ అభివృద్దే తన ధ్యేయం..

**- స్మశాన వాటికలో ముళ్లకంపలు తొలగింపు - సర్పంచ్ అరుణ్‌కుమార్**



**దేవనకొండ,ఆగస్టు 1,ప్రభాతవార్త :** గ్రామ అభివృద్దే తన ధ్యేయమని తెర్నేకల్ గ్రామ సర్పంచ్ అరుణ్‌కుమార్ అన్నారు. మంగళవారం తెర్నేకల్‌లో బిసిల స్మశాన వాటిక పునరుద్దరణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలో బిసి స్మశాన వాటిక చాలా ఇబ్బందికరంగా ఉందని శవంపై శవం పూడుస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వెంటనే స్పందించి తాత్కాలిక ప్రతిపాదికన జెసిబితో ముళ్లకంపలను తొలగించి గరుసుతో లెవెల్ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం పంచాయతీకి నిధులు లేనందున కొన్ని అభివృద్ధి పనులు చేయలేక పోతున్నామని అయితే బిసి ప్రజలకు స్మశానం అనేది చాలా అవసరం కాబట్టి స్మశానవాటికలో తాత్కాలికంగా జెసిబితో ముళ్లకంపను తొలగించి గరుసుతో లెవెల్ చేయించినట్లు తెలిపారు. వీలైతే ఉపాధి హామీ పథకం ద్వారా కాంపౌండ్ వాల్ కట్టించే అవకాశం ఉంటే కట్టించే ప్రయత్నం చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నామాల శ్రీను,పంచాయతీ కార్యదర్శి తలారి రాముదు,విఆర్‌ఓ మునీర్ భాషా,సర్వేయర్ సునీత,సచివాలయ కన్వినర్లు చాప ఈరన్న,వాల్మీకి రాఘవేంద్ర,వార్డుమెంబర్ భర్త చాకలి బడేసాబ్,వైసిపి నాయకులు దుమ్ము హనుమంతు,నామాల సత్యన్న,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మా పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించండి..మహాప్రభో..!



**హోళగుంద,ఆగస్టు 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎండి హళ్లి గ్రామంలో ఎంపిపి పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించండి మహాప్రభో అని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామంలో ఎంపిపి పాఠశాల నందు 85మంది విద్యార్థులకు గాను ఒకే ఒక కాంట్రాక్ట్ టీచర్ ఉన్నందున విద్యార్థులకు విద్యాభోదన కష్టతరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ గతంలో ఎంఈఓ-1,ఎంఈఓ-2లకు గ్రామ పాఠశాల పరిస్థితి తెలియజేసినా ఎటువంటి ఫలితం రాలేదన్నారు. అదేవిధంగా డిఈఓను కలిసి సమస్యను తెలియజేసినా ఉపాధ్యాయులను నియమిస్తామని చెప్పి నెలలు గడిచినా ఇంతవరకు ఎవ్వరు రాలేదని సర్పంచ్ మండిపడ్డారు. నాడు-నేడు పథకం కింద పాఠశాలల అభివృద్ధి చెందాయని పాఠశాలకు తగ్గట్టు సిబ్బంది లేకపోతే అలాంటి పాఠశాలలు ఎందుకని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. 85మంది విద్యార్థులకు ఒక్క రెగ్యులర్ టీచర్ లేకుండ ఉండడం..కాంట్రాక్ట్ టీచర్‌ను పెట్టి..రెగ్యులర్ టీచర్‌కు ఎలా ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ ఇచ్చారని గ్రామస్తులు మండిపడుతున్నారు. రెగ్యులర్ టీచర్ లేకుండ పాఠశాల నడవడం రూల్స్‌కు వ్యతిరేకమని వారు తెలిపారు. రెగ్యులర్ టీచర్ వచ్చే వరకు పాఠశాలను మూసివేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివప్ప, నరసప ్ప,మూకన్న, మౌనేష్, రంగన్న,మహేష్ తదితరులున్నారు.

## కల్లుదేవకుంట సొసైటీ చైర్మెన్‌గా రఘునాథ్‌రెడ్డి



**మంత్రాలయం,ఆగస్టు 1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్లుదేవకుంట సొసైటీ నూతన చైర్మెన్ గా కల్లుదేవకుంట రఘునాథ్‌రెడ్డి మంగళవారం నియమితులయ్యారు .గతంలో చైర్మెన్‌గా ఉన్న వెంకటరెడ్డి స్థానంలో రఘునాథ్‌రెడ్డిని చైర్మెన్‌గా ఎన్నుకున్నారు. సొసైటీ పరిధిలోని రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అన్ని విధాలా సహాయ,సహకారాలు అందిస్తూ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని నూతన చైర్మెన్ తెలిపారు.నామీద నమ్మకంతో ఈ పదవి అప్పగించిన ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సైన్స్‌ఫేర్‌లో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం



**చాగలమర్రి,ఆగస్టు1,ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని భారతి విద్యామందిరం పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న సబియా సైన్స్ ఫేర్‌లో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించిందని ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతి విద్యా మందిరం పాఠశాలల ఆధ్వర్యంలో బేతంచెర్లలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌లో పాల్గొనడడం జరిగిందన్నారు.కర్నూలు,నంద్యాల జిల్లాల పరిధిలో 17 పాఠశాలలు పాల్గొనగా ఫస్ట్ ఎయిడ్ బాక్స్ విభాగంలో తమ పాఠశాల విద్యార్థిని అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.మంగళవారం స్థానిక పాఠశాలలో విద్యార్థినికి అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు చెంచు సుబ్బారావు,సుంకు రాజేష్,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో పులి సంచారం

**- వదంతులేనని స్పష్టం చేసిన అటవీశాఖ అధికారులు**



**ఆళ్లగడ్డ, ఆగస్టు 1, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలో సత్రం వీధిలోని దాల్‌మిల్లు సమీపంలో సోమవారం రాత్రి పులిచిరుత సంచరించినట్లు వచ్చిన వార్తలు అవాస్తవాలని రుద్రవరం ఫారెస్టు రేంజ్ అటవీశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానికులు కొందరు తాము చిరుతపులిని ప్రత్యక్షంగా చూసినట్లు పోలీసులకు, అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఆళ్లగడ్డ పట్టణ సిఐ రమేష్‌బాబు, ఎస్ఐ వెంకటరెడ్డి పోలీస్ సిబ్బంది, అటవీశాఖ అధికారులు గతరాత్రి దాల్‌మిల్లు పరిసరాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈప్రాంతంలో ఎక్కడ కూడ పులి సంచరించిన అడుగుజాడలు కానీ వాటికి సంబంధించిన పాదముద్రలు కానీ తమకు కనిపించలేదని ఫారెస్టు అధికారి పేర్కొన్నారు. జంగుపిల్లిని చూసి కూడ పులి అని భ్రమపడి ఉండవచ్చన్నారు. ఈవిషయంపై ప్రజలేవరు భయాందోళన చెందవలసిన అవసరం లేదని ఫారెస్టు అఫీసరు శ్రీనివాసులురెడ్డి వివరించారు. రుద్రవరం ఫారెస్టు రేంజ్ అధికారి శ్రీపతినాయుడు అదేశాల మేరకు తమ సిబ్బంది పరిసర ప్రాంతాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

## 30లీటర్ల నాటుసారా స్వాధీనం



**అవుకు,ఆగస్టు1,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని ఉప్పల పాడు నుండి కొండమనాయునిపల్లె పరిసర ప్రాంతాల్లో ద్విచక్రవాహనం పై 30 లీటర్ల నాటుసారా తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు బనగానపల్లె సెబ్ సీఐ సుభాషిణి తెలిపారు.సెబ్ సీఐ తెలిపిన వివరాల మేరకు మంగళవారం తెల్లవారుజామున ఉప్పలపాడు నుండి కొండమనాయునిపల్లె రూట్‌వాచింగ్ నిర్వహిస్తుండగా ఒక ద్విచక్ర వాహనం పై ప్లాస్టిక్ సంచి పెట్టుకుని వస్తుండగా అతన్ని ఆపి ఆ సంచిని పరిశీలించగా అందులో 30లీటర్ల నాటుసారా ఉందని ఆమె తెలియజేశారు.కొండమనాయునిపల్లె గ్రామానికి చెందిన రాముడు నాయక్ కుమారుడు బాణవత్ రాముపుల్లయ్య నాయక్ అని తెలిపారు.నాటుసారా రవాణా చేస్తున్నందుకు అతన్ని అరెస్ట్‌చేసి వెహికల్‌ను సీజ్ చేసి రిమాండ్‌కు పంపించడం జరిగిందని ఆమె తెలియజేశారు

## విద్యార్థికి నగదు ప్రోత్సాహం



**చాగలమర్రి,ఆగస్టు1,ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర ఉన్నత పాఠశాల లో చదువుతూ 10వ తరగతిలో 572 మా ర్కులు సాధించి మండల ప్రథమ స్థానం కైవసం చేసుకున్న విద్యార్థిని ప్రదీప్తను పాఠశాల యాజమాన్యం మంగళవారం ఘనంగా సన్మాని ంచింది.శ్రీ రాఘవేంద్ర పాఠశాల కరస్పాండెంట్ సుదర్శన్‌రెడ్డి,ప్రధానోపాధ్యాయులు మౌలాలిల ఆధ్వర్యంలో విద్యార్థినిని సన్మానించి రూ.10వేలు నగదు బహుమతిని అందజేశారు.విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ముందుంచుకుని విద్యను అభ్యసిస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చునని వారు తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి,బద్రి,విమల పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయండి



**ఆదోని రూరల్,ఆగస్టు 1,ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆర్‌యుఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఆర్ట్స్ కాలేజీలో ఆర్‌యుఎస్‌ఎఫ్ అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ రత్నాలు,వజ్ర వైడూర్యాలు,రాశులు పోసి అమ్మిన ఘనచరిత్ర రాయలసీమదన్నారు. కానీ నేడు తినడానికి తిండిలేక తాగడానికి గుక్కెడు నీరు లేక,అన్నం దొరకక చంటిపిల్లలను సైతం భుజాన వేసుకుని ఊరు,వాడ వలసలు వెళుతున్నారన్నారు. మన పక్కనే కృష్ణ,తుంగభద్ర నదులు ప్రవహిస్తున్నా రాయలసీమకు తాగు,సాగునీరు అందించడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. సీమలో రైతులు వేసిన పంట చేతికి రాక చాలామంది రైతులు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యుఎస్‌ఎఫ్ నాయకులు రవి,రాజు,నవీన్ తదితరులున్నారు.

## అవోపా ఆధ్వర్యంలో అధిక శ్రావణ హనుమాన్ యాత్ర



**ఆదోనిలీగల్, ఆగస్టు 01, ప్రభాతవార్త ;** ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా) వారి ఉచిత సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం 135 మంది భక్తులతో మురడి, నేమకల్, కసాపురం యాత్ర చేయించినట్లు అవోపా అధ్యక్షులు ఒకదారు శ్రీనాథ్‌గుప్తా,కార్యదర్శి మిరియాల శ్రీధర్ తెలిపారు. ఒకేరోజు ఈ మూడు ఆంజనేయస్వామి దర్శనం, అధిక శ్రావణమాసంలో చేస్తే మూడు జన్మల పాపహారం అని తెలిపారు. ఈ యాత్రకు ముఖ్య సౌజన్యకర్తగా రాచోటి సుధాకర్ జెండా ఊపి యాత్ర ప్రారంభం చేశారు. ఈ యాత్రలో ప్రతాప్, ఈరన్నశెట్టి, ఏఎస్ఎం ప్రసాద్, రఘు, రామంజి, అశ్వర్థం మధు, శ్రీనాథ్‌గుప్తా, శ్రీధర్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజన పథకం నాణ్యతలో అధికారులు విఫలం



**కర్నూలు విద్య, ఆగష్టు 1, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా అధికారులు పర ్యవేక్షణ లేక ఏజెన్సీల స్వాలాభాల కోసం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం విద్యార్థులకు ఉడికి ఉడకని భోజనం అందించడం వల్ల విద్యార్థులు బయట పారబోసే పరిస్థితి ఉందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు)జిల్లా కార్యదర్శి మహేంద్రబాబు అవేదన వ ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక గోకారి భవన్‌లో కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉన్నత చదువులే లక్ష్యంగా మధ్యాహ్నభోజన పథకం అమలుచేస్తున్నామని వివిధ సమావేశాల్లో ముఖ్యమంత్రి మాటలకే పరిమితమయ్యారన్నారు. జిల్లాలో ఏజెన్సీలు ఇచ్చేటటువంటి డబ్బులకు కక్కుర్తి పడుతున్న అధికారులు కుమ్మక్కై విద్యార్థుల కడుపులు కొడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ మాటలకే పరిమితం కాకుండా ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలని విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేయాలని, మధ్యాహ్నభోజన పథకంపై పర్యవేక్షతను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారిగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ కుమార్, నగర నాయకులు ఆస్లాంబాషా, నితిన్, యగందర్ దిలీప్, గోవర్థన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో ఆశా డే మీటింగ్



**గడివేముల, ఆగస్టు01, ప్రభాతవార్త ;** గడివేములలోని ప్రాథమిక వైద్యశాలలో మంగళవారం ఆశావర్కర్లు, ఏఎన్ఎంలతో నోడల్‌ఆఫీసంర జగదీష్ చంద్రారెడ్డి, మండల వైద్యురాలు మొల్ల జాబిన్‌లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో 38 ఆశావర్కర్లు, 16 మంది ఏఎన్ఎంలు ఉన్నారని, వారు నిర్వహిస్తున్న టీబీ కేసుల గుర్తింపు, కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు, విధులను అడిగి తెలుసుకున్నారు. తగు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఐరన్‌లోపం వల్ల వచ్చే రక్తహీనత గురించి, రక్తహీనత లక్షణాలు, రక్తహీనత నివారణ కోసం చేపట్టాల్సిన చర్యలు గురించి వివరించినట్లు తెలిపారు. గర్భిణులకు ఐరన్ ట్యాబ్లెట్లు ఎప్పుడు ఇవ్వాలి అనే దానిపై అవగాహన కల్పించామన్నారు. రక్తహీనత వల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చని, సకాలంలో ఐరన్ ట్యాబ్లెట్లు అందజేయాలని సూచించామన్నారు. ప్రతి నెలలో మొదటి మంగళవారం ఆశాడే మీటింగ్ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీహెచ్‌ఈఓ మహేశ్వరరెడ్డి, సూపర్‌వైజర్ మనోహర్, పీహెచ్‌ఎన్‌ఓ సర్వేశ్వరమ్మ, రాజు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**పత్తికొండ, ఆగస్టు 1,ప్రభాతవార్త :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య,జిల్లా కార్యదర్శి గిడ్డయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి రహమాన్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం శ్రీ కన్యకా పరమేశ్వరి మండపంలో భవన నిర్మాణ కార్మిక సదస్సు జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు 1996 సంక్షేమ చట్టం తీసుకురావడమైందని మన రాష్ట్రంలో 2006లో భవన నిర్మాణ సంక్షేమ బోర్డును వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేశారన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు ప్రతికార్మికుడికి అందేవిధంగా రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించి అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసి పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన కార్మికులు ఇసుక,కరోనా సమస్య వల్ల పనులు లేక ఉపాధి కోల్పోయి కుటుంబాలు పూట గడవక దుర్భర జీవితాలను గడపడం జరిగిందన్నారు. కుటుంబాలు గడవక రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 45మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్,ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్ కృష్ణయ్య,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ గురుదాస్,ఏఐటియుసి తాలుక కార్యదర్శి రంగన్న,రైతుసంఘం తాలుక కార్యదర్శి పెద్ద వీరన్న,చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం కారన్న,మాదన్న, రాజప్ప, రామచంద్ర,సుంకన్న,రాహుల్,రామాంజనేయులు,ఆనంద్ తదితరులున్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా షేక్షావలి,ఉపాధ్యక్షులుగా రసూల్,రవి,జల్ల రంగన్న,కార్యదర్శిగా బిటి వీరేష్,సహాయ కార్యదర్శిగా మసాల రమేష్,రంగస్వామి,భూమ,కోశాధికారిగా కొండగేరి రామాంజనేయులు,డిప్యూటీ కార్యదర్శిగా పెరవలి రంగన్న,గౌరవ అధ్యక్షులు మాజీ వార్డుమెంబర్ గుండు భాషాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## శ్రీసబ్రహ్మణ్య స్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు01,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కొసం దేవస్థానం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి) వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడింది.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కలా ్యణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించిన డ్వామా పీడీ



**కౌతాళం, ఆగస్టు01, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలోని ఎంసీసీ కార్యాలయాన్ని మంగళవారం డ్వామాపీడీ అమరనాథ్‌రెడ్డి, ఏపీడీ లోకేశ్వర్ ఆక్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమావేశమయ్యారు. లేబర్ రిపోర్టింగ్, ఆధార్ సీడింగ్, ఆధార్‌అథెంటికేషన్, హార్టికల్చర్ కార్యం ్రమాలు, పిట్టింగ్ మరియు ప్లాంటింగ్, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ల నిర్మాణాలు వాటిపై చర్యలు తదితర అంశలపై చర్చించారు. ఈ సందర్భంగా డ్వామాపీడీ అమరనాథరెడ్డి మాట్లాడుతూ ఎంసీసీకు సంబంధించిన అన్ని అంశాల్లో సంతృప్తికరంగా ఉన్నదని, 12 ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్స్ ఎర్త్ వర్క్ స్టేజ్‌లో ఉన్నాయని, వీటిని ఈఓ పంచాయతీరాజ్ ఆర్‌డీ పంచాయతీ కార్యదర్శులు, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది అందరూ స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దల సహకారంతో ఈ నెలాఖరులోగా నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన ఖర్చు చేసిన బిల్లులకు పేమెంట్ త్వరగా చేయడం జరుగుతుందని, నిధుల కొరత ఏమీలేదని, అలాగే జగనన్న హౌసింగ్ కాలనీలకు సంబంధించిన పాత బకాయిలు రూ.12.49 లక్షలు త్వరలో విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఏపీడీ లోకేష్, ఎంపీడీఓ సుబ్బరాజు, విస్తరణ అధికారి జనార్దన్, అదనపు కార్యక్రమాధికారి జుబేర్‌అహ్మద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రఫిక్, పంచాయతీ కార్యదర్శులు యోగేశ్వర్‌రెడ్డి, శ్రీరాములు, అబ్దుల్‌కరీం, అబ్దుల్‌వహీద్, మంజునాథ్, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిసె ంట్లు పాల్గొన్నారు.

